ప్రజాశక్తి
గురువారం 20 మార్చి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'స్వచ్ఛ సర్వేక్షణ్‌'లో ఉత్తమ ర్యాంకు

నెల్లూరు: దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని కమిషనర్ సూర్య తేజ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పారిశుద్ధ్య విభాగం వారంతపు సమీక్షలో భాగంగా శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ అభిప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను నగరవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో పాల్గొని, నిర్దేశించిన 10 ప్రశ్నలకు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కమిషనర్ కోరారు. డ్రైను కాలువలలో మురుగు నీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన చర్యలను సచివాలయాల వారీగా నివేదికలు అందించాలని సూచించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్,అమృత పథకం పి.డి. మాధురి ఉన్నారు.

కమిషనర్ సూర్యతేజ

'కత్తి' పడుతోన్న యువత..!

ప్రశాంతంగా ఉండే సింహపురిలో అశాంతి... ఆందోళనలు... భయం...తో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు రౌడీలు, గూండాలు పెద్ద వయస్సువారు ఉండే పరిస్థితుల నుంచి 18 నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన యువత కత్తిపడుతున్నారు. మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు, కుటుంబ పరిస్థితులు.. స్నేహితులు, అంతా కలిసి పెడదోవలో పయనిస్తున్నారు. కొందరు ఏకంగా కిరాతకమైన హత్యలు చేస్తున్నారు. మద్యం మత్తుల్లో నెల్లూరు నగరంలో యువకులు వీరంగం చేస్తున్నారు. పోలీసులు సిసి కెమెరా పెట్టినా...అరెస్ట్‌లు చేసి జైలుకు పంపినా లెక్క చేయడం లేదు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం యువతను ఉపయోగించుకుంటున్నారు. ఇదిలా ఉంటే విద్యాలయాల్లోనూ కొందరు వ్యక్తులు బ్యాచ్‌లు నడుపుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. ఇది ఇలానే కొనసాగితే ఎవరూ అదుపుచేయలేని స్థితికి చేరుకుంటుందని, పరిస్థితులు అర్థమవుతున్నాయి.

- ◆వరుసగా కిరాతక హత్యలు
- ◆మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాల ప్రభావం
- ◆మద్యం సేవించేవారిలో యువత అధికం

అత్యంత దారుణ హత్యకు గురైన సుజన్ కృష్ణారెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో రౌడీ మూకాలు, దొంగలు, మందుబాబులు, హల్‌చల్ చేస్తున్నారు. చిన్న చిన్న విషయాలను అతిదారుణంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో యువత మందు తాగితే రెచ్చిపోతున్నారు. చిన్నా పెద్ద చూడకుండా దాడులకు తెగబుతున్నారు. ఎవరూ మాట్లాడినా చంపెస్తా...పొడిసేస్తా నంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నెల్లూరునగరంలో ప్రధానంగా శివారు ప్రాంతాలు, పొదలకూరు రోడ్డుతోపాటు అనేక ప్రాంతాలు ఇందుకు కేంద్రాలుగా మారుతున్నాయి. తమ పిల్లలు చదవుకుంటారని కాలేజీలకు పంపుతుంటే కొందరు యువకులు చెడు అలవాట్లుకు బానిసలుగా మారుతున్నారు. 1980–92 కాలంలో కొందరు పెద్ద వయస్సు కలిగిన వ్యక్తులు అక్కడక్కడా రౌడీయిజం, గూండాయిజం చేసే పరిస్థితులు ఉండేవి. ప్రభుత్వాలు కొంత కంట్రోల్ చేశాయి. అప్పటి తరం చనిపోయారు. ఇటీవల 15 నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన యువత రౌడీయిజం, గుండా యిజం అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. నగరంలోని ప్రతి ప్రాంతంలో వీరు ఎక్కు వైపోయారు. బ్లెడ్ బ్యాచ్‌లు అధికంగా కనిపి స్తున్నాయి. రాజకీయ నాయకులు వీరిని తమ రాజకీయాలకు ఉపయోగించుకోవడంతో పోలీసుల భయం కనిపించడం లేదు. నడిరోడ్లపై యథేచ్ఛగా తిరుగు తున్నారు. మందుతాగితే చిన్నా పెద్ద తేడా చూడడం లేదు. 15–18 వయస్సువారు మత్తులో ఎవరినీ లెక్క చేయడం లేదు.

దారుణ హత్యలు...!

నెల్లూరు నగరంలో ఇటీవల వరుస హత్యలు అత్యంత కిరాతంగా జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా రౌడీ షీటర్లు చనిపోతున్నప్పటికీ నగరంలో ప్రశాంత వాతావరణ దెబ్బతింటుంది. పెన్నా నది వద్ద ఏటి పండుగ వద్ద ఇద్దరు యువకుల మధ్య చెలరేగిన వివాదంతో మరో బ్యాచ్ అత్యంత దారుణంగా హత్య చేశారు. ముత్తుకూరు అండర్ బిడ్జి వద్ద కత్తి రవి అనే యువకుడిని రాత్రి ప్రత్యర్థులు కత్తులతో నరికి చంపారు. ఇందుకు పాత కక్షలుగా తెలిసింది. చిన్న వివాదానికి వనంతోపు సెంటర్‌లో ఓ యువకుడిని మరి కొందరు యువకులు కత్తులతో పొడిచి చంపారు. నగరం శివారు ప్రాంతంలో ఇటీవల సుమారు 20 హత్యల వరకు జరిగినట్లు సమాచారం. తాజాగా మూడు రోజుల కిందట పొదలకూరు రోడ్డులో చింటు (సుజన్ కృష్ణారెడ్డి)కి ప్రత్యర్థులు సాయంత్రం సమయంలో కిరాతంగా హత్య చేశారు. పొదలకూరురోడ్డు ప్రాంతంలో హత్యలు షరా మామలుగా మారాయి. చిన్న చిన్న వివాదాలు, రౌడీయిజం చూపించడానికి యువకులు బ్యాచ్‌లు నడపుతున్నారు. ఇందులో ఎక్కువ భాగం రాజకీయ నేతల నీడలోనే ఉంటున్నారు. కొద్ది కాలంగా రాజకీయ సభలకోసం, ఓట్లు ఇలా అనేక కారణాలతో వీరిని పోత్సహిస్తున్నారనే విమర్శలున్నాయి. రాజకీయ పలుకుబడి ఉండడంతో పోలీసులకు లెక్కచేయడం లేదు. ఇటీవల కాలంలో ఎస్‌పి కృష్ణకాంత్ చొరవతో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇది కొంత మేర నేరాలను అదపుచేయడానికి ఉపయోగ పడుతుంది. పోలీసుల భయం లేక పోవడంతో యువత అడ్డఅదుపు లేకుండా తిరుగుతున్నారు. ప్రతి కేసునూ పోలీసులు చేధిస్తున్నారు. అరెస్ట్ చేసి, జైలుకు పంపుతున్నారు. వచ్చిన తరువాత షరా మాములుగానే ఉంటున్నారని తెలుస్తోంది. గతంలో వీరిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అణిచి వేసే వారు. ఇప్పుడు కొద్దిగా తగ్గినట్లు కనిపిస్తోంది. యువతలో నిత్యం కౌన్సింగ్ ఇవ్వడంతోపాటు, పరివర్తన తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నతనం నుంచి అల్లరు ముద్దుగా పెంచుకుంటున్న పిల్లలు ఒక దశ తరువాత హంతకులు, దొంగలు, మందుబాబులుగా మారడంతో తల్లిదండ్రుల్లో శోబిస్తున్నారు. ఇటీవల కొందరు ఎస్‌పికి ఫిర్యాదుచేశారు. మందుబాబుల పరిస్థితి దారుణంగా ఉంది. మద్యం సేవించి రాత్రి,పగలు తేడా లేకుండా రోడ్లమీదకు వస్తున్నారు. పిల్లలు, మహిళలు,సాదరణ జనం భయపడుతున్నారు. శివారు ప్రాంత ప్రజలు మరంతగా భయంతో కనిపిస్తున్నారు. సమాజంలో వచ్చిన మార్పును ప్రత్యేక అధ్యాయనం చేసి, నేరాలు అరికట్టకపోతే పరిస్దితి చేయిదాటిపోయే ప్రమాదం కనిపిస్తోంది. రాజకీయనేతలు, పోలీసులు, కొంత కాలం ఉంటారు. యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అందరూ కలిసి కట్టుగా పనిచేస్తే నేరాలు అదుపు చేయగలరని ప్రజలు ఆశపడుతున్నారు.

సుజన్ కష్ణారెడ్డి హత్య కేసులో పట్టుబడ్డ ఆరుగురు యువకులు (ఫైల్)

అదనపు విద్యుత్ భారాలు మోపొద్దు..

సిపిఎం ఆధ్వర్యంలో బిల్లుల ప్రతులు దహనం

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న సెకీ ఒప్పందాన్ని ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో వ్యతిరేకించిన టిడిపి ప్రస్తుతం అధికారంలో ఉండి ఆ ఒప్పందాన్ని సమర్థి స్తూ అసెంబ్లీలో సిఎం మాట్లా డటం చూస్తే అధికారంలో ఉన్న ప్రభుత్వాలన్నీ అదానికి దాసోహం ఉన్నట్లుగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శిం చారు. బుధవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారాలు మోపడాన్ని నిరసిస్తూ మినీబైపాస్ రోడ్డు వద్దనున్న మిలినీయం సబ్‌స్టేషన్ ఎదుట విద్యుత్తు బిల్లులను దహనం చేసి నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఆర్భాటంగా హామీలు చేసి ధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల మీద భారాలు మోపడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసా గుతుం దన్నారు.గతంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం రూ.15, 500 కోట్లు సెకీ ఒప్పందాన్ని ప్రతిపక్ష హోదాల ఉన్న టిడిపి తప్పుపట్టిందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన అనంతరం అదే ఒప్పందాన్ని సమర్ధిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఒప్పందంలో జరిగిన అక్రమాలపై అదానిని నింది తునిగా అమెరికా చేర్చిందని గుర్తు చేశారు. ఇవేమీ పట్టించుకో కుండా కూటమి ప్రభుత్వం అదానికి తొత్తుగా వ్యవహ రిస్తుందన్నారు. ప్రధాని మోడికి దాసోహం చేస్తూ ఆయన కాళ్లకు మొక్కు తూ ప్రజల మీద భారాలు మోపడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో వైసిపి ప్రభుత్వం స్మార్టుమీటర్లు బిగించేందుకు వస్తే ప్రజలు వ్యతిరేకించాలని, బలవంతంగా బిగిస్తే పగలగొట్టాలంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ మాట్లాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం స్మార్టు మీటర్లు బిగిస్తుందని, సర్‌ఛార్జీ పేరుతో ప్రజలపై అదనపు భారాలు మోపుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రజల మీద భారాలు వేయకుండా సర్దుబాటు ఛార్జీలన్నీ ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పంథానే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనుస రిస్తుందన్నారు. ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపడం సరికాదన్నారు. నగర నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ పరిధిలో 3983 అన్న సర్వీసు నెంబరు వినియోగదారుడు వాస్తవానికి 53 యూనిట్లు విద్యుత్తు వినియోగిస్తే వచ్చిన అసలు బిల్లు రూ.126. అయితే ఇందన సర్దుబాటు ఛార్జీలతో కలిసి రూ.270లు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.200 విధిం చారన్నారు. 53 యూనిట్లకు 687 రూపాయలు కరెంటు బిల్లు విధించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అనంతరం విద్యుత్తు బిల్లులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్యనారాయణ, నగర కమిటి సభ్యులు బిపి నరసింహా, మూలం ప్రసాద్, ఎన్‌వి.సుబ్బమ్మ, కె.చెంగయ్య, కె.వి. రమణారెడ్డి, షేక్ జాఫర్, పి.వేణు, షేక్ ఫయాజ్, శాఖ కార్యదర్శులు కె.సంపూర్ణమ్మ, ఆదిలక్ష్మి, జి.మురళి, గడ్డం శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.

నిరసన తెలపుతున్న సిపిఎం నాయకులు

రుణాల మంజూరుతో ఆర్థిక పరిపుష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

'ఎంఎస్ఎంఇ' రుణాలతో వివిధ రంగాల ఆర్థిక పరిపుష్టి సాధ్యమని, ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రైవేటు బ్యాంకర్లు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జెసి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రయివేటు బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాల మంజూరులో బాగా వెనుకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకర్లు కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు పూర్తి సహాయ సహకారాలు అందించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముద్ర యోజన, పిఎంఈజిపి, ఎంఎస్ఎంఈ రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ రుణాల మంజూరుతోనే ఆర్థిక స్వావలంబన, ఆర్థిక పరిపుష్టి సాధ్యమన్నారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ఈ త్రైమాసికానికి సంబంధించి రుణాల మంజూరులో మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు. 426413 మంది రైతులకు రూ.8558 కోట్ల పంట రుణాలు (96శాతం), 23513 మంది ఎంఎస్ఎంఈ లబ్ధిదారులకు 4095 కోట్లు (85శాతం), 646840 మంది రైతులకు మొత్తం వ్యవసాయ రుణాలు రూ. 13988 కోట్లు (99శాతం), ప్రాధాన్యత రంగానికి సంబంధించి 701 481మంది లబ్ధిదారులకు రూ.18569 కోట్లు (92శాతం) రుణాలు అందించినట్లు వివరించారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, నాబార్డు డిడిఎం బాబు, ఆర్‌బిఐ మేనేజర్ రాజేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 20,023 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్ తెలిపారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడారు. మంగళవారం 3537 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 43.39 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

ఇంటూరి అవినాష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు కుమారుడు అవినాష్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని వెంకట నారాయణ బజారులోని అన్నా క్యాంటీన్ వద్ద పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేక్ కటింగ్ చేసి ఇంటూరి అవినాష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. .ఇంటూరి అవినాష్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం అన్నా క్యాంటీన్లో మూడు పుట్లా, కోవూరు రోడ్ లోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయంను నెల్లూరు జిల్లా టెలికం బోర్డు మెంబర్ శ్రీ గుర్రం మాల్యాద్రి, రాజ్యలక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారనాయకులు ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ మున్నా ,చుండూరి శ్రీనివాసరావు, గుమ్మా శివ, కోట కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, షేక్ ఖలీల్ ఉన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని నాయుడుపాలెం, చినలాటరపి రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రైతులనుద్ధేశించి రవికుమార్ మాట్లాడారు. వ్యవ సాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు అవసరమైన సూచనలను రైతులు పొందాలని సూచించారు. గ్రామ నాయకులు ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వెంకన్నపాలెం, పొట్లపూడి గ్రామాల్లో బుధవారం ఎంఎఒ వివి శిరీష రాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా శిరీష రాణి వరి కొనుగోలు కేంద్రాలపై మరియు రైతు రిజిస్ట్రేషన్ లపై అవగాహన కల్పించారు. వరి కోతలు నిర్వహిస్తున్న రైతులందరూ తప్పని సరిగా ఆర్ఎస్కే లలో షెడ్యూలింగ్ చేయించుకోవాలని సూచించారు.విఎఎలు ఝాన్సీ, అనూష ఉన్నారు.

సైదాపురం :ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా మద్దతు ధర పొందాలంటే షెడ్యూలింగ్ తప్పనిసరి అనిమండల వ్యవసాయ అధికారిణి హైమావతి, తెలిపారు బుధవారం మండలంలోని పలుచోట్ల పొలం పిలుస్తోంది ద్వారా రైతులకి అవగాహన కల్పించారు. నగదు డా 24 గంటల్లోనే రైతుల అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు.

లింగసముద్రం ఎస్ఐ బదిలీ

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం ఎస్సైగా పనిచేస్తున్న మహమ్మద్ సుభాని ని విఆర్ కి బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.గత ఏడాది ఆగస్టు 29న లింగసముద్రం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.ఆయన పని తీరుపై అధికార పార్టీ నాయకుల్లో కొంత అసంతప్తి ఉండడంతో బదిలీ చేసినట్టు సమాచారం. లింగసముద్రం ఎస్ఐగా పల్నాడు జిల్లా నుంచి ఎం.నారాయణను నియ మించారు. గురువారం బాధ్యతలు తీసుకుంటారని సమాచారం.

మహిళల సమస్యలపై సమిష్టి పోరాటం : ఐద్వా

ప్రజాశక్తి -గుడ్లూరు :మహిళల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బి పేర్కొన్నారు. గుడ్లూరు లో నారాయణ మీటింగ్ హాల్లో మండల మహిళా సంఘం జనరల్ బాడీ సదస్సు బుధవారం జరిగింది. ఐద్వా మండల నాయ కురాలు సుంకర విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. మస్తాన్‌బి మాట్లాడుతూ సమాజంలో మహిళలని చిన్నచూపుతో వాస్తున్న పరిస్థితిని అధిగమించి సమాన భావం కలిగే విధంగా అన్ని రంగాల్లోనూ అభివద్ధి చెందాలన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారం కోసం సమిష్టిగా పోరాటాలు చేయాలన్నారు. మహిళ వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని పరిశీలించి ముందుకు పోవాలి అన్నారు.గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి మహిళలు సమిష్టిగా ఎలా పనిచేయాలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్కే మున్నవర్ సుల్తాన్ వివరించారు. గుడ్లూరు లో ఉన్న ప్రతి కాలనీలో మహిళా సంఘం కమిటీలు ఏర్పాటు చేయాలని ఎక్కడ సమస్యలు అక్కడ పరిష్కారం చేసుకోవడానికి అధికారులతో సంప్రదింపులు జరిపి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరు పొందినందుకు వీలుగా మహిళలందరూ సమైక్యంగా పనిచేయాలని ఐద్వా నాయకురాలు శివమ్మ సూచిం చాచరు.గుడ్లూరు గంధర్వ గిరిజన కాలనీ మహిళలు తోటి స్థానిక మహిళలు పాల్గొన్నారు.మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు కార్యదర్శులు కే వెంకయ్య జి మల్లికార్జున నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా నాయకులు

ఐద్వా మండల కమిటీ ఎన్నిక

గుడ్లూరు మండలం ఐద్వా అధ్యక్షురాలుగా మల్లవరపు లావణ్య, కార్యదర్శిగా కె విజయ ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గుడ్లూరులోని నారాయణ హాల్లో బుధవారం జరిగిన ఐద్వా మండల జనరల్ బాడీ సదస్సు జరిగింది. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోశాధికారిగా సుంకర విజయలక్ష్మి ఉపాధ్య క్షులుగా పోట్లూరు లావణ్య పొట్లూరి కోటమ్మ నేలటూరి రవణమ్మ సహాయ కార్య దర్శులుగా గుత్తి జ్యోతి కొమరగిరి తులసి కే అనుష మొత్తం 25 మంది సభ్యులతో మండల ఐద్వా కమిటీ ఎనిక్నకైంది. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌కె మస్తాన్‌బి, ఎస్‌కె మునవర్ సుల్తాన్, శివమ్మ పాల్గొన్నారు.

'బాలిక సదన్' విషయాలు ఎలా బహిర్గతమయ్యాయి..

మరుగుదొడ్ల ఫొటోలు మీడియాకు ఎలా చేరాయి.. - వెట్టిచాకిరీ కథనంపై అధికారుల విచారణలో వింత

ప్రజాశక్తి-కందుకూరు

ఇక్కడ జరిగే విషయాలు బయటకు పోకుండా ఎందుకు చూడలేకపోతున్నారని అధికారులు అన్నారే కానీ చదువుకోవడానికి వచ్చిన చిన్నారుల చేత మురుగు దొడ్లు ఎందుకు కడిగించారు అనే విషయాన్ని గట్టిగా అడగలేకపోయారు. కందుకూరు పట్టణంలోని బాలిక సదన్ లో విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న విషయాన్ని మంగళవారం ప్రజాశక్తి లో బాలికా సదన్‌లో విద్యార్థుల వెటిట్టిచాకిరి అనే శీర్షికన వార్త ప్రచురతమమైన విసయం తెలిసిందే. ప్రజాశక్తి వార్తకు స్పందించిన ఐసిడిఎస్ అధికారులు బాలిక సదన్‌కు చేరుకొని గంటలు తరబడి విచారణ చేపట్టారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు ఐసిడిఎస్ పీడీ కార్యాలయం నుంచి వచ్చిన ఉద్యోగుల తో పాటు కందుకూరు సిడిపిఓ విచారణ చేపట్టారు. వాస్తవాలు తెలుసుకోకుండా బాలికాసదన్‌లో విద్యార్థులు మురుగు దొడ్లు కడుగుతున్న ఫోటోలు విలేకరులకు ఎవరు పంపారు. ఇక్కడ పని చేసే వాళ్ళు పంపకపోతే వాళ్లకెలా చేరాయి.. అనే విషయంపై ఉద్యోగులు ,అధికారులు బాలికా సదన్‌లో పనిచేసేవారిని నిలదీశారే తప్ప చదువుకోడానికి వచ్చిన విద్యార్థుల చేత హాస్టల్‌ను చిమ్మించటం, మురుగుదొడ్లు కడిగించడం,అక్కడ పనిచేసేవారి బట్టలు విదార్థుల చేత ఉతికించడం వంటివి ఎందుకు చేయించారనే విషయంపై స్పష్టంగా ఆరాతీసి అందుకు బాధ్యులైనవారిని మందలించడి,తప్పతెల్చడం వంటివి చేయలేదని తెలిసింది.బాలికా సదన్‌లో జరుగుతున్న తపులు బయటికి రాకుండా కప్పెటాలని సూచించారని విచారణ తీరును బట్టి అర్థమవుతోంది.వాస్తవానికి అధికారులు,ఉద్యోగుల విచారణలో ఏమితేల్చారో విలేకర్లకు చెప్పివుంటే బాగుండేది. వారు చెప్పక పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మరుగుదొడ్డి శుభ్రం చేస్తున్న బాలిక (ఫైల్)

ఎస్‌సి వర్గీకరణకు కేబినెట్ ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి -నెల్లూరు

ఎస్‌సి వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో టిడిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నగరంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక వేదయపాలెం సెంటర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం చేసేలా కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుకు కేబినెట్ ఆమోదం ఆనందదాయకం అని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతులు తెలిపారు.

ఈ కార్యక్రమం టిడిపి నాయకులు మాతంగి కష్ణ. డేగ రవి రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు కుడుముల సుబ్బారావు. పలిగళ్ళ పెంచలయ్య. కువరపు నాగేశ్వరరావు, నందిపాటి ఇజ్రాయిల్, చల్లా భాస్కర్, శ్యాము. బిరుదోలు సుభాష్, గీతాకష్ణ, పద్మ, తోడేటి మురళి, తాటిపర్తి బాబు. పదార్తి నరసింహులు, సుమన్. కొత్త చిన అంజనేయులు, ప్రసాద్, వేణు. సునీలు. చేవూరు మారుతి. వెంకట్. నాగార్జున. ఎన్ గోపి. నందిపాటి మల్లికార్జున ఎం మహేష్ నాగేంద్ర ఉన్నారు.



కందుకూరు విద్యార్థి నిఖిల్ చౌదరికి

'గేట్' ఫలితాలలో ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి-కందుకూరు :గేట్ 2025 (డేటా సైన్స్) జాతీయ స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన సాదినేని నిఖిల్ చౌదరికి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అభినందనలు తెలిపింది. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఇ విభాగం ప్రొఫెసర్ సాధినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం కళాశాల మేనేజ్‌మెంట్, అధ్యాపక బందానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ, "నిఖిల్ చౌదరి ప్రయాణం నిజంగా స్ఫూర్తి దాయకం. ఎంబిబిఎస్ పూర్తిచేసి, ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడిన నిఖిల్, విద్యపై తన అపారమైన ఆసక్తితో దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోటీదారులను అధిగమించి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో ఆల్ ఇండియా 1వ ర్యాంక్ సాధించడం అద్భుతమైన విషయం" అని అన్నారు. సిఎస్ఇ విభాగంలో సాదినేని శ్రీనివాసులు కషి మరువలేనిది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం ఈ విజయాన్ని ఘనంగా గుర్తిస్తూ, సాదినేని నిఖిల్ చౌదరికి హదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇది మా కళాశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది. నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాం క్షిస్తున్నాం" అని వారు తెలిపారు.ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది సాదినేని నిఖిల్ చౌదరి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

నిఖిల్ చౌదరి

నిఖిల్ చౌదరికి 'ఇంటూరి' అభినందనలు

గేట్ 2025 (డేటా సైన్స్) ఆల్ ఇండియా 1 వ ర్యాంక్ సాధించిన కందుకూరుకి చెందిన సాధినేని నిఖిల్ చౌదరికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన ప్రొఫెసర్ సాదినేని శ్రీనివాసులు కుమారుడు సాదినేని నిఖిల్ చౌదరి గేట్ 2025 డేటా సైన్స్ విభాగంలో అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హదయపూర్వక అభినందనలు తెలిపారు నిఖిల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

ప్లాస్టిక్ విక్రయాలపై చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో జరిగే వివాహ శుభకార్యాలు, పబ్లిక్ మీటింగులు, ఫంక్షన్ హాళ్లు, హెూటళ్ళు, వైన్ షాపులు, రెస్టారెంట్లలో ఏర్పాటు చేసే ఆహార పదార్థాల సరఫరాలో నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తే భారీ జరిమానాలు తప్పవని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వివరాలను తెలియజేస్తూ నగరవ్యాప్తంగా ఉన్న క్యాటరింగ్ నిర్వాహకులు, వెడ్డింగ్ ప్లానర్స్, ఇతర ఫంక్షన్ హాళ్ళ నిర్వాహకులు కార్యక్రమాల్లో భాగంగా వాటర్ బబుల్స్, డిస్పోజల్ ప్లాస్టిక్ గ్లాసులు, స్పూనులు, ప్లేట్లు, కవర్లు తదితర 120 మైక్రోన్లకన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగించినట్లు తమ దష్టికి వస్తే నిర్వాహకులకు లక్ష రూపాయల వరకు భారీ జరిమానా విధిస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గుడ్లూరు : గుడ్లూరులోని రెండో సచివాలయం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒక మహిళ, యువకుడికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. గుడ్లూరు గిరిజన కాలనీకి చెందిన చేవూరు చిరంజీవికి బలమైన గాయాలు తగలడంతో కందుకూరులోని వైద్యశాలకు తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించినట్లు పోలీసులు తెలిపారు. స్వల్ప గాయాలు తగిలిన అడుగు రాజ పాలనకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త మాధవికి ప్రథమ చికిత్స అనంతరం ఇంటికి పంపించారు.

దళారులకే రైతుల మొగ్గు..

మాట్లాడుతున్న లక్కు కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా రైతులకు సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో వారు దళారులకే మొగ్గు చూపుతున్నారని ఏపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం ఈ ఏడాది 6వేల ఎకరాలలో వరిపంట రైతులు వేసినట్లు వాటిలో 4వేల ఎకరాల్లో వరికోత పూర్తయిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కేవలం 550 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేట మండలంలో ఇప్పటి వరకు సుమారు 15300 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించాలని, కానీ ఆ ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకుండా, కేవలం దళారీల దగ్గర పుట్టికి రూ.20వేల పైచిలుకు అధిక రేటు ఉండడంతో వారి వైపే మొగ్గు చూపినట్లు ఆర్ఎన్ఆర్, కెఎన్ఎమ్ రకం తెలంగాణ మసూర ధాన్యానికి గవర్నమెంట్ వారు కేవలం రూ.19720 మాత్రమే ఇస్తూ ఉండటంతో రైతులు దళారీ వైపు మొగ్గు చూపారని తెలియజేశారు. అంతేకాకుండా పండిన ధాన్యాన్ని సరైన సమయంలో బస్తాలు ఇచ్చి లారీలకు ధాన్యాన్ని సరఫరా చేయడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని పలువురు రైతులు విలేకరులకు తెలియజేశారు. కావున విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి సరైన టైంలో రైతులకు గోతాలు అందించి వారి పండించిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని కోరుకుంటున్నారు.

రోడ్లపై మురుగునీరు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప గ్రామం వద్ద మురుగు నీరు ప్రధాన రహదారి రోడ్లపై ప్రవహించడంతో ప్రయాణికులు, వాహనదారులు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు రోడ్లపైకి చేరడంతో దోమల వ్యాప్తి చెందుతున్నాయి. సాయంత్రం అయ్యేసరికి దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లో దోమల మందులు వాడుతున్న దోమలు చావడం లేదు. దోమల కారణంగా జ్వరాలు బారిన పడే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులు దుర్గంధం వెదజల్లడంతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితులు నెలకొంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మురుగునీరు రోడ్లపై చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని పదో తరగతి పరీక్షలు 19వ తేదీ హిందీ సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. విద్యార్థులు ఉదయం 8:30కే పరీక్ష కేంద్రాలకు హాజరయ్యారు. ఆత్మకూరు పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పరీక్ష కేంద్రానికి 156 మందికి గానూ 155 హాజరు ఒకరు గైర్హాజరయ్యారు. శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ పరీక్ష కేంద్రంలో 152మందికి గానూ 150మంది హాజరు కాగా 02 గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 72 మందికి గానూ 72మంది హాజరు కాగా గవర్నమెంట్ హైస్కూల్ పరీక్షా కేంద్రానికి 160 మందికి గానూ 158 మంది హాజరు కాగా 02 గైర్హాజరయ్యారు. శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ పరీక్షా కేంద్రంలో 125 మందికి గానూ 124మంది హాజరు కాగా 01 గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 130 మందికి గానూ 130మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ సిఐ గంగాధర్ ఏర్పాటు చేసి కేంద్రాలను పర్యవేక్షించారు.

బాధ్యత గల పౌరులందరూ పోలీసులే..

మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీధర్

ప్రజాశక్తి బిట్రగుంట : బాధ్యత గల ప్రతి పౌరుడు ఓ పోలీస్ అని కావలి టౌన్ డిఎస్‌పి శ్రీధర్ పేర్కొన్నారు. వేసవికాలంలో జరిగే దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఊర్లోకి వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఊరికి వెళ్లేటప్పుడు ఎవరికి కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వద్దని సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల గస్తీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు గేటు తాళాలు బయటకు కనిపించకుండా ఉండేటట్లు చూడాలని, మార్కెట్లోకి అలారం తాళాలు అందు బాటులోకి వచ్చాయని, ప్రతి ఒక్కరూ ఇళ్లకు, వాహనాలకు అలారం తాళాలను బిగించడం వల్ల దొంగతనాలను అరికట్టవచ్చని తెలిపారు. విలువైన వస్తువులను లాకర్లలో ఉంచితే సేఫ్టీగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఇంటికి ముందు, వెనక బాగానే సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగత నాలను అరికట్టవచ్చని, ఎవరైనా అనుమానంగా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్ సమాచారాన్ని అందిస్తే నేరాలను అరికట్టవచ్చున్నారు.

సునీత విలియమ్స్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : అంతరిక్షంలో అద్భుతాలు ఆవిష్కరించి పరిశోధన కోసం వెళ్లిన సునీత విలియమ్స్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలాం పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురంలో అంతరిక్ష శాస్త్రవేత్త సునీతా విలియమ్స్ జీవిత చరిత్రను బుధవారం విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8రోజులు పరిశోధన చేయడానికి వెళ్లి 8 నెలలైనా ఆమెలో సడలని ఆత్మవిశ్వాసం, దృఢ చిత్తం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన సునీత విలియమ్స్ ఆత్మవిశ్వాసానికి కేరింతలు కొడుతూ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : అద్భుతమైన అంతరిక్ష పరిశోధన యాత్రను విజయవంతంగా ముగించుకొని 9నెలల తర్వాత భూమిపై తిరిగి చేరుకున్న సునీత విలియమ్స్‌కు కావలి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంతరిక్షంలో 9నెలల పాటు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుండి సునీత విలియమ్స్ ఈ తెల్లవారుజామున అమెరికా దేశంలోని ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయిందని, ఆమె భారత సంతతికి చెందిన మహిళ కావడం గర్వించదగ్గ విషయమని ఆమెను సాహసాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరులో ఆగి ఉన్న లారీని గమనించక బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి నర్రవాడ-తెడ్డుపాడు మార్గమధ్యంలో 565వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తెడ్డుపాడు ఎస్‌సి కాలనీకి చెందిన మేలింగి సురేష్ (32) నర్రవాడ నుండి తెడ్డుపాడు ఎస్‌సి కాలనీలోని తన ఇంటికి బైక్‌పై వెళుతుండగా రోడ్డుపై ఆపి ఉన్న లారీని గమనించక పోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పి లారీని ఢీ కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ పి.ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య ఉంది. సురేష్ మృతితో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారని పలు గ్రామాల నాయకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ఎక్కడపడితే అక్కడ ప్రతి పల్లెలోనూ, విచ్చలవిడిగా ప్రధానంగా జమ్మవరం, కావలిఎడవల్లి, చౌట భీమవరం, గుడిపాడు, చందలూరుపాడు, అన్ని గ్రామాలలో మద్యం అమ్మకాలకు తెర తీశారని, ప్రధానంగా నిరుద్యోగ యువత ఏ పని చేసుకోలేక, బెల్ట్ షాప్ నిర్వహణ కొత్త వ్యాపారంగా నిర్వహించే శోచనీయమైన పరిస్థితి మండలంలో ఏర్పడిందన్నారు. కావున నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని నాయకులు కోరుతున్నారు. ఓ పక్క మద్యం మత్తులో నిరుద్యోగ భృతి లేక, ఎలాంటి జాబురాక మద్యం మత్తులో ఎలాంటి అఘాయిత్యం చేసుకుంటారో అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. కావున అధికారులు ఈ విషయాన్ని గుర్తించి, ఎక్కడపడితే అక్కడ మద్యం అమ్మకాలను నిలుపుదల చేసి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని వాపోతున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : సిపిఎం

నెల్లూరు రూరల్‌లో...

బుచ్చిలో...

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం ప్రజా చైతన్య యాత్రలను చేపడుతుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ మండలంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రల పర్యటనలలో భాగంగా బుధవారం మండలంలోని సజ్జాపురం, గొల్లకందుకూరు గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న డికేటి పట్టాలలో కొంతమంది దౌర్జన్యంగా వేసిన బాటలు, గొల్ల కందుకూరులో జరిగిన రీసర్వే పట్టాలను పరిశీలించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడుతూ సజ్జాపురం గ్రామంలో 40యేళ్లుగా ఎరుకల కులానికి చెందిన మరిమేసి వెంకటయ్య అనుభవంలో ఉన్న డికేటి పట్టాలలో 25 సెంట్లలో కొంతమంది యాదవులు ఆక్రమించి దౌర్జన్యంగా బాట వేసుకున్నారని సదరుబాటను పరిశీలించారు. ఆక్రమించుకున్న బాటకు బదులుగా వీరికి మరోచోట భూమిని ఇవ్వాలన్నారు. అలాగే గొల్లకందుకూరు గ్రామంలో ఇటీవల జరిగిన రీసర్వేలో అనేకమందికి పేర్లు తప్పులు పడ్డాయని సదరు పేర్లను సరి చేయాలంటే లంచం డిమాండ్ చేస్తున్నారని తెలిపారని నెల్లూరు రూరల్ తహశీల్దార్ స్పందించి జరిగిన తప్పులను సరి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు శ్రీపతి దయాకర్, మరిమేసి.కామాక్షయ్య, కోటపూడి.సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తాన్, మరిమేసి సురేష్, ఐద్దిపూడి వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : భగత్ సింగ్ కాలనీవాసుల సమస్యలు తీర్చాలని సిపిఎం మహిళ నాయకురాలు కప్పా సుజాతమ్మ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం గుడిపల్లి కాలువ సమీపంలోని భగత్‌సింగ్ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర మూడవరోజు మంగళవారం పట్టణ అధ్యక్షులు పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మహిళా నాయకురాలు మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీలోని గుడిపల్లి కాలువ మురుగునీరు అధికంగా ఉండటం వల్ల కాలనీవాసులు దోమల బెడదతో అనారోగ్యాలకు గురవుతున్నారని ఆమె తెలిపారు. కాలువకు ఇరువైపుల రక్షణ గోడ లేకపోవడం వల్ల వర్షాకాలం కాలువలోని మురుగు నీరు ఇళ్లలోకి రావడం వల్ల కాలనీవాసులు గత వర్షాకాలం పక్కనే ఉన్న స్కూల్లో తల దాచుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కాలువ పనుల నిమిత్తం నిధులు మంజూరైనప్పటికీ ఇరువైపులా చెట్లను మాత్రమే నరికి అంతటితో పనులు ఆపారన్నారు. కాలనీలోని పలువురు మహిళలు [illegible] కాలువ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అప్పటినుండి కాలువ పనులు చేయకపోగా కనీసం పూడికను కూడా తీయలేదన్నారు. ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని భగత్ సింగ్ కాలనీవాసుల సమస్యలు తీర్చాలని సిపిఎం మహిళ నాయకులు కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ దత్త కోటయ్య, కొమ్మి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు ఎస్‌కె ఖాదర్ బాషా, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యను ఎస్‌ఐకు వివరిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పిడిఎఫ్ యూట్యూబ్‌లపై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌ఐకు ఫిర్యాదు చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పిడిఎఫ్ యూట్యూబ్‌లపై చర్యలు తీసుకోవాలని నాలుగు మండలాల అంగన్‌వాడీలు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డికి వారు మనోభావాలను దెబ్బతీస్తూ వచ్చిన కథనాలు రాసిన వారిపై చర్య తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన విషయంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎటువంటి సంబంధం లేదని మా అంగన్‌వాడీలను టార్గెట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు చేస్తున్న ఓ దృశ్యాన్ని వారు యూట్యూబ్‌లో పెట్టడంతో ఆ కార్యకర్తల ఇళ్లల్లో తగాదాలకు దారితీస్తూ అంగన్‌వాడీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐను వారు కోరారు. లేనిపక్షంలో ఎస్‌పి, కలెక్టర్‌లకు సంబంధిత అధికారులకు తెలియపరచి వారిపై చర్య తీసుకునే అంతవరకు ఉద్యమాలను చేపడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

సర్వేలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న పి4 సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆదేశించారు. బుధవారం మండలంలోని బి.చిరువెళ్ళ, కరటంపాడు గ్రామ సచివాలయాలను సందర్శించి సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. పి4 సర్వే పూర్తయిన లబ్ధిదారుల జాబితాను సచివాలయంలో ఉంచి ప్రజల నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి 22వ తేదీలోగా తుది జాబితాను రూపొందించాలని తెలియజేశారు. హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం ఎస్‌టి లబ్ధిదారులకు అదనంగా గృహ నిర్మాణానికి రూ.75 వేలు, ఎస్‌సి, బిసిలకు రూ.50వేలు ఇస్తున్నందున త్వరితగతిని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి లబ్ధిదారులను మోటివేట్ చేయాలని తెలిపారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించిన పరిష్కరించబడిన అర్జీలను లబ్ధిదారులతో కలిసి మాట్లాడి వారు సంతృప్తి చెందినది లేనిది వారి అభిప్రాయాన్ని నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. అందరూ సిబ్బంది తమ సచివాలయాల పరిధిలో సర్వేలను పెండింగ్ లేకుండా నూరు శాతం పూర్తి చేయాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఎంఇఒ ఎం.జయమ్మ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత కెజిఆర్‌విఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంజయ్ రవికొండను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ఒక ఆశయంతో చదవాలని, ఆశయం సాధించేందుకు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరును తీసుకురావాలని కోరారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండలో పిల్లలు ఎక్కువసేపు ఎండలో ఉండద్దని సూచించారు. పిల్లలు కాఫీ, టీ తాగడం అలవాటు చేసుకోవద్దని మజ్జిగ అలవాటు చేసుకోవాలని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని, పదిమందికి సహాయం చేసే విధంగా బతకాలని సూచించారు. ఎంఇఒ జయమ్మ మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు మజ్జిగ చలివేంద్రాన్ని దాతల సహాయంతో 30యేళ్ల నుండి నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ యు.కౌసల్య, ఎ.సుబ్రహ్మణ్య చారి, సహోపాధ్యాయిని డేగా.విజిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కావలి సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర మార్చి 8వ తేదీ నుండి పది రోజుల పాటు పట్టణంలో సిపిఎం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు అనేక సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. పట్టణంలో ముసునూరు, ఇందిరమ్మ కాలనీలు ఏర్పడి చాలా సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సరైన రోడ్లు, మురుగునీరు కాలువలు లేవని మున్సిపల్ నీటి సరఫరా లేనందున అక్కడి ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకర్ల ద్వారా పోసే నీళ్లు తాగటానికి పనికి రావని కొన్ని సందర్భాలలో ప్రజలు డబ్బులు పెట్టి నీళ్ళని కొనుక్కుంటున్నారని తెలిపారు. అదేవిధంగా 22వ వార్డులో ఇందిరా నగర్‌కు కూడా మున్సిపల్ వాటర్ సరఫరాలేదని, పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీకి సగం కాలనీకి మాత్రమే నీటి సరఫరా అరా కొరా జరుగుతుందని, సగం కాలనీకి పూర్తిగా నీటి సరఫరా జరగడం లేదని, రెండు బోర్లు చెడిపోయి ఉన్నప్పటికీ బోర్లు రిపేరు చేసిన సందర్భం కూడా లేదని బావినీళ్లతో కాలం గడుపుతున్నారని తెలిపారు. చెరువు కట్ట గిరిజన సంఘానికి పూర్తిగా నీటి సరఫరా లేదని వెంగయ్యపాలెంలో కూడా మున్సిపల్ వాటర్ సరఫరాలేదని, మర్ధరుపాడు గ్రామంలో కూడా అరకొర నీళ్లతో కాలం గడుపుతున్నారని తెలిపారు. ముసునూరు ముస్లిం కాలనీ, అరుంధతి వాడా ఇంకా పట్టణంలో మరికొన్ని ప్రాంతాలకు మునిసిపల్ వాటర్ సరఫరా లేనందున ప్రజలు తాగేదానికి నీళ్ల కొరకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్ళు పూర్తయినప్పటికీ ఇంకా చాలామంది లబ్ధిదారులకు రకరకాల కారణాలు చూపి ఇళ్లు ఇవ్వకుండా ఆఫీసులు, బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారని, జగనన్న ఇళ్లు నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆగిపోయి ఉన్నందున పేదలు సొంత ఇంటి కళ నిరాశలుగా మిగిలిపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పెరిగిన కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు వేల రూపాయల బిల్లులు వచ్చినందున ప్రజలకు భారమై ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితిలో ఉన్నారన్నారు. పెరిగిన ధరలతో కొని తినలేని పరిస్థితి ఉన్నదని చేసుకునేందుకు పూర్తిగా కూలి పనులు కూడా లేనందున కుటుంబాల పోషణ కూడా కష్టంగా ఉందని పట్టణ ప్రజలు ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రజలకు మేలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకపోగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుందని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ప్రజలను సమీకరించి త్వరలో ఆందోళన చేస్తామని, అప్పటికీ పరిష్కారం కాకపోతే దశల వారీ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.క్రిష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, బి.కృష్ణయ్య, నాయకులు చెన్నయ్య తదితరులున్నారు.

పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

మర్రిపాడులో ప్రారంభమైన పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు వేలం కొనుగోళ్లను వేలం నిర్వహణ అధికారి జి.రాజశేఖర్ బుధవారం ప్రారంభించారు. తొలి రోజు 18బేళ్ళను రైతులు పొగాకు వేలం కేంద్రానికి తీసుకురాగా, బోర్డు అధికారులు రూ.280నుంచి కొనుగోలు ప్రారంభించారు. ఇక్కడ పండించిన పొగాకుకు అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉందని, గతేడాది పొగాకు మంచి లాభాలు రావడంతో ఈ సారి రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ధరలు ఆశాజనకంగా ఉంటాయని ఆశిస్తే చివరకు నిరాశ మిగిలిందని రైతులు వాపోయారు. మొదటి రకం గ్రేడ్ పొగాకుకు రూ.280 పలుకగా లోగ్రేడ్ పొగాకు ఎంతకు కొనుగోలు చేస్తారోనని రైతులు అయోమయంలో పడ్డారు.

ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, పొగాకు బోర్డు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య మాట్లాడుతూ గత సంవత్సరం కేజీ పొగాకు ధర రూ.350పలుకగా ఈ ఏడాది రూ.280లకు కొనుగోళ్లు ప్రారంభించారన్నారు. గత సంవత్సరం బ్యారెన్‌కు రూ.12 లక్షల నుండి రూ.13లక్షలు ఖర్చు కాగా ఈ సంవత్సరం రూ.15లక్షల నుండి రూ.16లక్షలు అయిందన్నారు. ఈ ధరలు రైతుకు గిట్టుబాటు కావన్నారు. మొదటి రకం రూ.350 రెండవ రకం రూ.300, మూడవ రకం రూ.280లతో కొనుగోలు చేసి సగటు ధర రూ.300వస్తేనే రైతుల కష్టాలు తీరుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బోర్డు అధికారులు స్పందించి గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి వేలం కేంద్రంలో బుధవారం పొగాకు అమ్మకాలు ప్రారంభమయ్యాయి. మొదటగా పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆక్షన్ సూపరింటెండెంట్ మహేష్ కుమార్ వేలాన్ని ప్రారంభించారు. అనంతరం వేలానికి వచ్చిన 36 బేళ్లను అమ్మకంలో ఉంచారు. గరిష్ఠంగా కిలో పొగాకు రూ.280 పలికింది. మొత్తం 6 కంపెనీల చెందిన ప్రతినిధులు వేలంలో పాల్గొన్నారు.

స్టాల్స్ ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రకృతిలో సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులనే ప్రతిఒక్కరం తిందామని పిడిఎం మాలకొండయ్య పేర్కొన్నారు. కావలి వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ వారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తి ప్రదర్శన కార్యక్రమాన్ని కావలి తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో బుధవారం పిడిఎం మాల కొండయ్య, మార్కెటింగ్ జూనియర్ పిఇ కోటేశ్వరరావు, డిపిపి ఎస్‌కె కరీమున్నిసా, ఎడిఎఒ వారి ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎం మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని సహజంగా పండించిన కూరగాయలను స్టాల్స్ ద్వారా ప్రజలకు అందించామని తెలిపారు. రాబోయే రోజులలో సహజంగా పండించిన పంటలను విస్తృతంగా మార్కెటింగ్ చేయడానికి వాట్సాప్ గ్రూప్‌లను క్రియేట్ చేసుకోని అందరికి అందుబాటులో ఆరోగ్యకరమైన కూరగాయలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో బి.కళావతి, పి.రోజా, పి.గౌస్, జాన్, శ్రీహరి, భవాని, మాల్యాద్రి, ఎం.రాజేష్, శ్రీహరి, భాస్కర్, హైమా, శ్రావణి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి కోవూరు

అతివేగం నిర్లక్ష్యం కారణంగా స్కూటీపై వెళ్తున్న వారిని కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన కోవూరు జాతీయరహదారి సమీపంలో నెల్లూరు గ్రాండ్ హోటల్ దగ్గర బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల సంచారం మేరకు.. రాజుపాలెం నుంచి నెల్లూరుకు స్కూటీపై వెళ్తున్నారు స్కూటీ గ్రాండ్ వద్దకి వచ్చే సరికి పొల్యూషన్ బండి దగ్గరకు హఠాత్తుగా వెళ్లడం జరిగింది. దాంతో విజయవాడ వైపు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న కార్ స్కూటీని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో స్కూటీ పై వెళ్తున్న రాజుపాలెంకు చెందిన గండి పెంచలయ్య, భారతీలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 సహాయంతో చికిత్స నిమిత్తం నెల్లూరు ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన కార్ డ్రైవర్ హితేష్‌తో పాటు కార్ను స్వాధీనం చేసుకొన్నారు. సంఘటన స్థలానికి చేరుకొన్న ఎస్ఐ రంఘనాథ్ గౌడ్ ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకొన్నారు.

చెట్లను తొలగిస్తేనే సర్వే చేస్తాం..

మాట్లాడుతున్న తహశీల్దారు చంద్రశేఖర్

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలోని అరుంధతీయవాడ, హరిజనవాడకు చెందిన 91 మంది లబ్ధిదారులకు 2019 ఎల్‌పిఎస్ భూమి కొనుగోలు పథకం కింద ఒక్కొక్కరికి ఎకరా చొప్పున మంజూరు చేసి అడంగల్ వన్‌బి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేసి హద్దులు చూపించాలని తహశీల్దార్‌కు విన్నవించుకున్నారు. అయితే బుధవారం రోజు రెవెన్యూ సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది సర్వే చేసేందుకు వెళ్లగా సర్వే చేసేందుకు వీలు లేకుండా కర్ర తుమ్మ చెట్లు మొలిచి అడవిగా ఏర్పడి ఉందని, కావున వాటిని సర్వే చేసేందుకు వీలు కల్పించాలని కోరారు. ఎల్‌పిఎస్ భూమిని ఇంతకు ముందు రెండు పర్యాయాలు హద్దులు చూపించి ఉన్నామని అయితే ప్రస్తుతం జంగిల్‌గా ఏర్పడి కర్ర తుమ్మచెట్లు తొలగిస్తే సర్వే చేసి లబ్ధిదారులకు హద్దులు చూపిస్తామని తహశీల్దారు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచుగానిపాలెం గ్రామం ఎంపిక

మాట్లాడుతున్న డ్వామా పిడి గంగా భవాని

ప్రజాశక్తి-బిట్రగుంట

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ గ్రామంలో వంద శాతం ఇంకుడు గుంతలు ఉన్న గ్రామంగా కావలి రూరల్ మండల పరిధిలోని చెంచుగానిపాలెం పంచాయతీని కలెక్టర్ ఆనంద్ మోడల్‌గా ఎంపిక చేసినట్లు డ్వామా పిడిఒ గంగాభవాని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుదవారం చెంచుగానిపాలెంలో ఇంకుడు గుంతలు నిర్మాణంను ఎపిడి మృదుల, ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా చూడాలని, వారంరోజుల్లో నిర్మాణంలో ఉన్న అన్నీ ఇంకుడు గుంతలు పూర్తవ్వాలని ఎంపిడిఒ శ్రీదేవి ఆదేశించారు. అనంతరం పిడి గంగాభవాని మాట్లాడుతూ గ్రామాల్లో సరైన డ్రెయినేజీ కాలువలు లేక నీటి నిల్వలతో మురికి కూపంగా ఉంటున్నాయన్నారు. దాంతో దోమలు ఉత్పత్తి కావడం, వ్యాధులు ప్రభలుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని, దాని ప్రయోజనాలు పరిశీలించి మిగిలిన గ్రామాల్లోనూ అమలు చేసేందుకు చెంచుగానిపాలెంను మోడల్‌గా తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో 401 గృహాలు ఉండగా ఇప్పటికే 180 ఇళ్ళకు గతంలో ప్రభుత్వం ఇంకుడు గుంతలు నిర్మించిందని, 35 గ్రహాలు వారు వారే స్వయంగా తవ్వుకునట్లు తెలిపారు. మిగిలిన 186 గృహాలకు ప్రభుత్వం నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, సచివాలయ కార్యదర్శి విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా 'అమ్మ'

విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేసిన దృశ్యం

అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ దొడ్ల మల్లికార్జున్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పేదరిక నిర్మూలనే దేయంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాల ద్వారా తన ఉనికిని చాటుకుంటుంది. స్థాపించిన కొద్దికాలంలోనే మండలంలో అనేక మంచి కార్యక్రమాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్ఫూర్తితో కుడితిపాలెం టిడిపి నాయకులు దొడ్ల మల్లికార్జున్ అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుంచి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎస్‌సి ఎస్‌టి సామాజిక వర్గానికి చెందిన ఎవరైనా వ్యక్తులు చనిపోతే తక్షణ సహాయం కింద రూ.5వేలు అందిస్తున్నారు. అదేవిధంగా కుడితిపాలెం ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యానికి 24/7 ఉచితంగా కారు సౌకర్యం కల్పిస్తున్నారు. ఇటీవల కాలంలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న మండలంలోని 418మంది విద్యార్థుల కు పరీక్ష కిట్లను అందజేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ ప్రజాశక్తితో మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలతో పేద ప్రజలను ఆదుకునే విధంగా ట్రస్టు ద్వారా కార్యక్రమాలు చేపడతామన్నారు. భవిష్యత్తులో కుడితి పాలెం గ్రామంలో భద్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామం మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలలో 500 పైచిలుకు మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5వేలు చొప్పున నగదు బహుమతి అందిస్తామన్నారు. అలాగే 590 పైచిలుకు మార్కు లు సాధించిన విద్యార్థులకు రూ.25వేల నగదు బహుమతిని అందిస్తామని మల్లికార్జున్ తెలిపారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలతో మండలంలో అమ్మ చారిటబుల్ ట్రస్టు మంచిపేరు తెచ్చుకుంటుంది.

వైవి సుబ్బారెడ్డికి నల్లపరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కోవూరు : వైసిపి రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. దాంతో బుధవారం మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఒంగోలు, సోమవప్పాడులోని ఆయన స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ చైర్మన్, జిల్లా వైసిపి అధికార ప్రతినిధివీరి చలపతిరావు ఉన్నారు.

PASSPORT LOST

I, **PHOOTARMAL BHARAT KUMAR**, S/o **PHOOTARMAL**, presently residing at D.No.13-356, Achari Street, Nellore-524001, SPSR Nellore Dt. A.P., India affirm that my **Passport bearing No.K2592706** issued on **20-04-2012** at Hyderabad was lost by me while I was obtaining xerox at Santhpeta, Nellore on **18-03-2025.** Finder Please Contact: **9440254003.**

బ్యాంకు బాండ్లు మరియు బ్యాంక్ పాస్ బుక్ లుపోయినవి

తన్నీరు సుబ్బమ్మ, భర్త కోటయ్య, కందుకూరు పట్టణం, కేసరగుంటలో కాపురం ఉంటున్నాను. నాకు సంబంధించి నటువంటి కందుకూరు **యూనియన్ బ్యాంకు లో డిపాజిట్ బాండ్లు** మరియు **బ్యాంకు పాస్ బుక్** హైదరాబాదులో ఉన్నటువంటి **యూనియన్ బ్యాంకు అకౌంట్ పుస్తకం** కందుకూరు పట్టణంలో **తేది: 17-03-2025** న పోయినవి బాంక్ బాండ్ నెంబర్లు **1) 054320100268850, 2) 030413030000334, 3) 030420100068755, 4) 030420100074002, A/C.NO: 030410021001099** దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
తన్నీరు సుబ్బమ్మ, భర్త కోటయ్య
సెల్ నెంబర్: **9959729353**